# ప్రభుత్వ బీమా శాఖ, ఆంధ్రప్రదేశ్; హైదరాబాద్

సంచాలకులు
బీమా నిర్ధేశాలయము
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
హైదరాబాద్

శ్రీయుత పి.బాబురెడ్డి
ప్రధానకార్యదర్శి
ఏపి యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్
విజయవాడ

**లేఖ నం.03/సాధారణ/2016-17** **తేది.30.04.2016**

**అయ్యా!**

**విషయం:** బీమా – ఏపిజిఎల్ఐ పాలసీదారులా అదనపు ప్రతిపానదలు కొనసాగించుటకు మరియు నూతన ప్రతిపాదనలలో సూచనలు జారీ చేయుటా గురించి.

**నిర్ధేశము :**
1. ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య జిఓ ఎంఎస్ నం.36, ఆర్థిక (డిఐ & ఐఎఫ్) శాఖ; తేది. 05.03.2016.
2. మీ కార్యాలయ లేఖ తేది:16.04.2016.
3. ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య జిఓ ఎంఎస్ నం.189; తేది. 10.07.2013. (జత చేయడమైనది.)

***

పై విషయము మరియు నిర్ధేశములోని అంశముల ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా, ప్రస్తుత స్లాబురేట్లు మార్పుచేసినందున (10) లక్షల వరకు జిల్లా బీమా కార్యాలయములోనే Good Health Certficateతో పాటు ఉద్యోగి గత (3) సంవత్సరముల కాలంలో వైద్య కారణములపై వినియోగించిన సెలవులకు సంబంధించిన సెలవు వివరములు, వైద్యపు సెలవులు వినియోగించినట్లు Certficate పొంది జిల్లాలలోనే జారీ చేసుకోవచ్చని అన్ని జిల్లా బీమా కార్యాలయముల వారికి తెలియపరచడమైనది. ప్రతిపాదకులు ప్రతిపాదన పత్రంలో Personal Prifile, Health Profile మరియు Financial Profile విధిగా APGLI Rule (5) క్రింద ప్రకటించవలెను. కావున, ప్రతిపాదన పత్రంను తప్పనిసరిగా పూరించి ప్రతిపాదన ప్రతిని సంబంధిత జిల్లా బీమా కార్యాలయములలో సమర్పించవలెను.

ప్రభుత్వం వారు జారీచేసిన ఉత్తర్వులు జిఓ ఎంఎస్ నం.124; తేది. 24.05.2013లో తెల్పిన సమాచారం జిఓ ఎంఎస్ నం.189; తేది. 10.07.2013లో స్వల్ప మార్పులచేసి ప్రతిపాదన పత్రమునపై జిఓకి అనుగుణంగా ప్రశ్నావళి రూపొందించిన దృష్ట్యా నేరుగా ప్రతిపాదనల పత్రాన్నే సమర్పించినచో బీమా చేసిన మొత్తానికి బాండు జారీ చేయుటలో కంప్యూటర్ పరంగా సౌలభ్యం. కావున ఏపిజిఎల్ఐ రూల్ (5)ను పాటించవలసిందిగా మరియు బీమా శాఖకు సహకరించవలసిందిగా కోరడమైనది.

తమ విశ్వసనీయ,
బీమా సంచాలకులు